01ATP27F_01ATP27F.qxd 27-10-2024 PM 10:59 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక


వార్త

సోమవారం 28 అక్టోబర్ 2024 పేజీలు : 04


# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



వాల్మీకి మహర్షి విగ్రహ్యానికి మ హిళలతో కలిసి జ్యోతులు మోస్తున్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి

**మడకశిర టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదివారం ఉదయం పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో ఉన్నటువంటి వాల్మీకి జయం తిని వాల్మీకి సోదరులు పార్టీలకు అతీతంగా ఘనంగా జరు పుకున్నారు. అనంతరం వాల్మీకి జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజు సతీ మణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, వైటి ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ ఆర్‌సిపి సమన్వయ కర్త ఈరలక్కప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభా కర్‌రెడ్డి, కౌన్సిలర్ నాగేంద్ర, తదితరులతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహ్యా నికి పూలమాలలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఎమె ్మల్యే ఎంఎస్.రాజు సతీమణి ఉమాదేవి ఆమెతోపాటు మహిళలు కలిసి వాల్మీకి మహర్షి విగ్రహం చుట్టూ జ్యోతులతో ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి సంఘం అధ్యక్షుడు చింతపండు మోహన్, మాజీ ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్ వారితోపాటు ప్రజా ప్రతినిధులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మా జీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ. రామాయణాన్ని రాసి సంస్కృత భాషకు ఆది కవిగా గుర్తి ంపు పొందిన మహనీయుడు వా ల్మీకి మహర్షి అని ఆయన అన్నారు. ప్రతి మనిషిలో మంచి చెడు రెండు ఉంటాయని చెడును దరికి రానివ్వకుండా మంచి మార్గంలో నడి చేవారు వాల్మీకి మహర్షిలాగా మహర్షులవుతారని పేర్కొన్నారు. కృషి ఉంటే మను షులు రుషులవుతారు మహాపురుషులు అవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ అధ్యక్షులు చింతపండు మోహన్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఓబులేసు, మాజీ సర్పంచు మాధవరాజు, రాష్ట్ర కార్యదర్శి శ్రీని వాస్ మూర్తి, సొరంగాల నాగరాజు, కాంట్రాక్టర్ ఈశ్వరప్ప, కోర్టు నాగరాజు, కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, శీనప్ప, హనుమంతు, తెలుగు యు వత నాయకుడు తిమ్మరాజు, మాజీ కౌన్సిలర్లు, నాగరాజు, ఓబన్న, నల్ల మల్లప్ప, వాల్మీకి సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉద్వేగానికి గురైన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

**రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాల ఆర్థనాదాలు చూసి ఉద్వేగం - ఇస్కాన్ వద్ద పార్థివ దేహాలను సందర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి - మృతుల కుటుంబాలను ఆదుకుంటాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కన్నీరు పెట్టుకున్నారు. అనంతపురం జిల్లా నాయనపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాల రోధనలు చూసి ఆయన ఉద్వేగానికి గురయ్యారు. నిన్నటిరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరు మంది మృతి చెందగా, వారికి పోస్టుమార్టం పూర్తయింది. వారి మృతదేహాలను ఇస్కాన్ మందిరం వద్దకు తీసుకొచ్చారు. దీంతో అక్కడ ఒక గంభీరమైన వాతావరణం కనిపించింది. మృతులంతా ఇస్కాన్ కుటుంబ సభ్యుల ఆర్థనాధాలకు ఇక అంతే లేకుండా పోయింది. ఎమ్మెల్యే దగ్గుపాటి అక్కడికి చేరుకొని మృతులకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు. అయితే వారి రోధనలు చూసి ఆయన కూడా కన్నీరు పెట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని సేవలో ఉన్న యువకులంతా ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసింద న్నారు. ఇందు లో నలుగురు అనంతపురం అర్బన్ నియోజకవర్గ వాసులు ఉన్నారని, కచ్చితంగా వీరి కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఇప్పటికే లక్ష రూపాయల స హాయం అందించాలని, అలాగే వారి అంత్య క్రియలు ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని ఈ సం దర్భం గా ఎమ్మెల్యే దగ్గు పాటి తెలిపారు. మృతులకు టుంబ సభ్యులు ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని, అలాగే మృతులకు ఆత్మకు శాంతి కలగాలని ఆ శ్రీకృష్ణుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# రైతులకు వాగ్దాన వరదల్లో ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- రాయలసీమ ప్రాజెక్టులపై చర్యలు తీసుకోవాలి - జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి**

**- ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య**



మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాన్ని సమస్యల పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రైతులకు వాగ్దానాల వరదల్లో ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదన్న విషయం కళ్లకు కనపడుతోందని ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావే శాన్ని నిర్వహించారు. సమావేశానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య, రైతు సంఘం జిల్లా అధ్య క్షులు చెన్నప్ప యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జల ఈశ్వరయ్య మాట్లా డుతూ.. తుంగభద్ర, పెన్నా, కృష్ణ వర్షాభావం ఎక్కువ అవ్వడంతో నీటి ప్రవాహం పరుగులు తీస్తోందన్నారు. వీటి ద్వారా వచ్చే లక్ష క్యూసెక్కుల నీరు సముద్రపు పాలవుతోందన్నారు. ఈ నీటిని సముద్రపాలు కాకుండా ఒడిసి పట్టుకోవడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాలవల వెడల్పు చేస్తామంటారే తప్ప అధికారంలో రాగానే ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్‌కు సంబంధించి దాదాపు 86 కిలోమీటర్ల కాలువ వెడల్పు సంబంధించి 14 సంవత్సరాల కాలం నుంచి ఏ మాత్రం నిధులు కేటాయిం చడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద మూడు లక్షల 50వేల ఎకరా లకు నీరు అందించే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత సుఖీభవ పథకం కింద పంట సహాయం చేస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. జిల్లాలో 14వేల మంది రైతులకు సరైన పత్రాలు లేవని 22 కోట్ల నిధులు ఇవ్వకుండా పోయిం దన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు రానున్న బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. పంటల భీమా ఇను ్సరెన్స్‌కు సంబంధించి ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపెనీలు విచ్చల విడిగా ఇన్సురెన్స్ చే స్తూ లాభాలు పొందు తున్నా రన్నారు. పంటల భీమా ఇన్సు రెన్స్‌కు సంబంధించి ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పత్తికి సంబ ంధించి గతంలో రూ.10వేలు మద్దతు ధర ఇవ్వడం జరిగిం దని ప్రస్తుతం రూ. 7,300కు మద్దతు ధరకు పడిపో యిందన్నారు. దీనికి కూడా పం టల భీమాలో చేర్చి రైతు లకు న్యాయం చేయా లన్నారు. రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. ప్రకృతి వైఫ ల్యం, పాలకుల శాపం వలన అనంత జిల్లా రైతులు ఆత్మహత్య చేసు కోవ డం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అన్నదాత పథంం కింద 20 రూపాయల పంట సహాయం కింద ఇస్తాను అని ప్రకటించి 20 25 ఏప్రిల్‌కు అమలు చేస్తామని చెప్పడం జరుగు తుందన ఆనరు. వర్షాభా వంతో రైతాంగం ఎంతో నష్టపోయిందని ప్రస్తుతం ఏ అధికారులు కూడా రైతాంగాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. అనంత జిల్లా లో 111 చెరువులకు నీఊ అందించాలన్నారు. జిల్లాలో రైతుల పండించుకో వడానికి మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్ర మాన్ని విరమించుకోవాలన్నారు. జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని హామీలు నెరవే ర్చని పక్షంలో ఏపి రైతు సంఘం సమస్యల కోసం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను

**- పదో తరగతి ఉత్తీర్ణత పెంపు మా మొదటి లక్ష్యం - నూతన డీఈవోగా ఎం.ప్రసాద్ బాబు బాధ్యతలు స్వీకరణ**

**- శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు**









నూతన డీఈవోకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా నూతన విద్యాశాఖ అధికారి (డీఈవో)గా ఎం.ప్రసాద్ బాబు ఆదివారం ఉదయం దాదాపు 10:30 గంటల సమయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీఈవో బి.వరలక్ష్మి చిత్తూరు జి ల్లాకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.ప్రసాద్ బాబును నియా మిస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన బాధ్య తలు స్వీకరించారు. నూతన డీఈవోకు జిల్లా కార్యాలయం ఏడి-1 క్రిష్ణయ్య, ఏడి-2, సమగ్రశిక్ష ఏపీసీ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు, గుత్తి డీవైఈవో శ్రీదేవి, ఎంఈవో వెంకటస్వామి, సూపరింటెండెంట్లు లక్ష్మినారాయణ, ఆదినారాయణ, సరళ కుమారి, పురుషోత్తం ప్రసాద్, సీనియర్, జూ నియర్ అసిస్టెంట్లు, సిబ్బంది, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపివో నాగరాజు, సమ గ్రశిక్ష సిబ్బంది, ఎంఈవోల-2 సంఘం నేతలు లింగా నాయక్, గురుప్రసాద్, ఓబుళపతి, నారపరెడ్డి, హెచ్ఎంఏ నేతలు జయరామిరెడ్డి, బాల మురళీకృష్ణ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు టీచర్లు. పాత్రికేయులు పుష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**అందరి సమిష్టి కృషితో జిల్లాను ముందుకు తీసుకెళ్తాను : డీఈవో**

నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ప్రసాద్ బాబు విలేఖర్లతో మాట్లాడుతూ...తాను మొదట జూనియర్ అసిస్టెంట్‌గా రాయ చోటి డైట్ కళాశాలలో ఉద్యోగంలో చేరానన్నారు. ఆ తర్వాత సీనియర్ అసిస్టెంట్‌గా కడప డీఈవో ఆఫీసులో పనిచేశానని, ఆ తర్వాత సూపరిం టెండెంట్‌గా పదోన్నతి పొంది అనంతపురం జిల్లా డీఈవో ఆఫీసులో 2013 నుండి 2017 వరకు పనిచేశానన్నారు.

ఆ తర్వాత ఏడిగా పదోన్నతి పొంది కడప జిల్లా డీఈవో ఆఫీసుకు బదిలీ అయ్యానని, జిల్లాల విభజనలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ కార్యాల యానికి అలాట్ కావడంతో అక్కడ పనిచేస్తూ అనంతపురం డీఈవోగా బదిలీపై వచ్చానన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఏసి, డీవైఈవోలు, ఎంఈవో-1, ఎంఈవో- 2లు, జిల్లా కార్యాలయం అధికారులు, సిబ్బంది, అన్ని ఉపాధ్యాయ సంఘా లు, ఉపాధ్యాయులు, పాత్రికేయుల సహకారంతో జిల్లాను విద్యారంగంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తాను గతంతో సూపరింటెండెంట్‌గా అనంత పురం జిల్లాలో పనిచేశా నని, ప్రస్తుతం డీఈవోగా అనంతపురం జిల్లాకు రావడం అదృష్టంగా భావిస్తు న్నానన్నారు. ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలుంటే తమకు రాతపూర్వకం గా రాసిస్తే పరిశీలించి, వాటిని నిబంధనల ప్రకారంగానే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో జరిగే పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం పెంపు కోసం ముందుగానే ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి వాటిని ఖచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుం టామన్నారు. ఇందుకు కూడా అందరూ సహకరించాలని కోరారు.

# కేజీ అంటే ఉరవకొండలో 850 గ్రాములే..!

**- ఎక్కడ చూసినా తూకాల్లో భారీ మోసం - మామూళ్ళ మత్తులో ఆశాఖ అధికారులు**

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

ఒక కేజీ అంటే 1,000 గ్రాములు అన్నది అందరికీ తెలిసిన లెక్క. అయితే ఉరవకొండలో మాత్రం 850 నుండి 900 గ్రాము లేనని సరికొత్త నిర్వచనం చెబుతున్నారు ఇక్కడి మెజార్టీ భా గం వ్యాపారులు. ఉరవకొండ పట్టణంలో కొన్ని దుకాణాలు మోద లు, రోడ్లపై వ్యాపారాలు చేసుకునేవారు, వాహనాలు, తోపుడు బండ్లు, చికెన్, మటన్ వ్యాపారులు అడిగేవాడు లేరన్న ట్లు తూకాల్లో పెద్దఎ త్తున మోసాలకు పాల్పడుతూ వినియోగ దారులను దోచు కొంటున్నారు. నిత్యవసర సరుకులు పండ్లు, కూరగాయలు ఇలా ఏవి కొన్నా కేజీకు 850 నుంచి 900 గ్రాములు మాత్రమే ఇస్తూ నిలువు దోపిడి చేస్తున్నారు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే మేము ఇచ్చేది ఇంతే మీకు ఇష్టమైతే కొనుక్కోండి లేకపోతే పోండి మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు అం టూ ఎదురు తిరుగుతున్నారు. ఇంత జరుగుతున్నా తూనికలు, కొలతలశ ాఖ అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు నిర్వహించకుండా మామూళ్ల మత్తు వీడకపోవడం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే..



ముఖ్యంగా ఇటీవలి కాలంలో రోడ్లపై వ్యాపారాలు విపరీతంగా పెరిగిపోగా ఉప్పు, పప్పు మొదలు ఇతరత్రా సరుకులతోపాటు పండ్లు, కూరగాయలు, మటన్, చికెన్‌లను సైతం రోడ్లపై అమ్మే చిరు వ్యాపారులవద్దే కొనగోలు చేయడం బాగా పెరిగిపోయింది. దీంతో వినియోగదారుల అవసరాన్ని బలహీనతగా మార్చుకొంటున్న నూటికి 90శాతం మంది వ్యాపారులు తక్కెడలను, తూనికల యాంత్రాలను కేజీ అంటే 850 నుండి 900 గ్రాములు మా త్రమే వచ్చేలా సెట్‌చేసి బహిరంగంగా మోసానికి పాల్పడుతున్నారు. ఎవరైనా అనుమానం వచ్చి ఇదేమని ప్రశ్నిస్తే మావద్ద ఇంతే అవసరమైతే తీసుకో లేకుంటే పో అంటూ కటువుగా మాట్లాడు తుండటం ఇక్కడ సర్వసా ధారణమైంది. ఇంత జరుగుతున్నా తూనికలు, కొలతలశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వినియోగ దారులు మండి పడుతున్నారు. అడప దడపాగా చుట్టపు చూపుగా వచ్చే ఆశాఖకు చెందిన అధికా రులు తూతూమంత్రంగా అక్కడక్కడా తనిఖీలు చేయడం మామూళ్లు పుచ్చు కొని వెళ్లిపోవడంపై వినియోగదారులు మండిపడుతు న్నారు. కళ్లముందర ఇంత పెద్దఎత్తున దోపిడి జరుగుతున్నా ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారిలో నూటికి దాదా పు 90శాతం మంది వ్యాపారులవద్దగల తక్కెడలు, తూకం రాళ్లకు నిబంధ నల మేరకు సీల్లు లేకపోయినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. తూనికలు, కొలతలశాఖ అధికారులు సొంత లాభం మానుకొని ప్రజ లు దోపిడీకు గురికాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# ఫుట్‌బాల్ రాష్ట్ర విజేతలుగా అనంతపురం జట్టు

**- రన్నర్స్‌గా ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం**



విజేత టోర్నీ అందుకుంటున్న అనంత బాలుర జట్టు



విన్నర్స్ కప్ అందుకుంటున్న అనంత బాలికల జట్టు

**హిందూపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ టోర్నమెంట్‌ను హిందూపురంలోని ఎంజిఎం క్రీడామైదానంలో మూడు రోజులు నిర్వహించగా చివరి రోజు ఆదివారం ఫైనల్స్ పోటీల్లో అనంతపురంకు చెందిన బాలుర జట్టు టోర్నీ కైవశం చేసుకోగా బాలికల జట్టు కూడా తామేమి తీసిపోమని రాష్ట్ర విజేతగా నిలిచారు. బాలికల విభాగంలో జరిగిన ఫైనల్ పోటీల్లో శ్రీకాకుళంపై అనంతపురం జట్టు 4-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి టోర్నీ కైవశం చేసుకుంది. అదేవిధంగా అనంతపురం బాలుర జట్టు ఈస్ట్ గోదావరిపై విజయ దుందుబి మోగించింది. రన్నర్స్‌గా ఈస్ట్‌గోదావరి, శ్రీకాకుళం జట్లు నిలిచాయి. అనంతరం జరిగిన బహుమతల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ డిఇ రమేష్‌కుమార్, తదితరులు హాజరై క్రీడాకారులకు ట్రోఫీలను అందచేశారు. కాగా ఈ టోర్నీ ద్వారా ప్రతిభ చాటిన అన్ని జిల్లాలనక్రీడాకారుల నుండి రాష్ట్ర బాలబాలికల జట్లను సెలెక్టర్లు ఎంపిక చేశారు.

# టిడిపి సీనియర్ నాయకుడు గుర్రం నారాయణస్వామి మృతి

**- గుర్రం నారాయణస్వామి మృతి పార్టీకి తీరనిలోటు - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**పామిడి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**



గుర్రం నారాయణస్వామి (ఫైల్‌ఫోటో)

టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిపి గుర్రం సుమిత్రమ్మ భర్త గుర్రం నారాయణస్వామి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడ్, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, సమన్వయకర్త ఆర్ఆర్ రమేష్, రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్దయర్శి బొల్లు శ్రీనివా సరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు జయలక్ష్మి, మాజీ ఎంపిటిసి సభ్యులు జింకల సంజీవ, పామిడి నగర పంచాయితీ మాజీ చైర్మన్ గౌసు పీరా, నాయకులు రాజే ష్ నాయక్, పల్లె శ్రీనివాసులు, వడ్డే ఆనంద్, సుద ర్శన్, బొమ్మామోహన్ గుర్రం నారాయణస్వామి మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం మృతుని భార్య సుమిత్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల పరిధిలోని పాళ్యం గ్రామానికి చెందిన గుర్రం నారాయణస్వామి సర్పంచుగా గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలియజేస్తూ తన భార్య గుర్రం సుమిత్రమ్మ, ఎంపిపిగా ఉన్నటువంటి ఐదేళ్ల కాలంలో ఆయన మండలంలో అటు పార్టీ కార్యక్రమాలు ఇటు అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని తానై వ్యవహ రించి మంచి మనసున్న నాయకునిగా అందరి మన్ననలను పొందా రన్నారు. తన రాజకీయ జీవితంలో ఆర్బాటాలకు దూరంగా ఉంటూనే ఎక్క డా వివాదాలకు తావి వ్వకుండా అందరినీ కలుపుకుపోతూ మచ్చలేని నాయ కునిగా గుర్తింపును సంపాదించిన గుర్రం నారాయణస్వామి ఆకస్మిక మృతి టిడిపికి తీరని లోటని అన్నారు. ఆందోళన చెందవద్దని ధైర ్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అన్ని వేళలా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పిం చారు. ఇది ఇలా ఉండగా ఎ మ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎంపిపి పాళ్యం నారాయణరెడ్డి, గుర్రం నారాయణస్వామి, మృతదేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.



గుర్రం నారాయణస్వామి మృతదేహానికి నివాళులర్పి స్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

06ATP27_06ATP27.qxd 27-10-2024 PM 11:09 Page 1



# సండూరు క్షేత్రంలో ఊపందుకున్న ప్రచారం

- బీజేపీ అభ్యర్థి హనుమంతు పరంగా శ్రీరాములు, గాలి జనార్ధన్‌రెడ్డి విస్తృత ప్రచారం





సండూరు ఉప ఎన్నికల ప్రచారంలో తాలూకాలోని కృష్ణానగర్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు. బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంతు ఉన్నారు.

**బళ్లారి, అక్టోబర్27, ప్రభాతవార్త**

నవంబర్ 13న జరిగే సండూరు క్షేత్రం ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్–బీజేపీలకు చెందిన అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. క్షేత్రంలో అనేక గ్రామాల్లో ప్రచారంలో పాల్గొంటూ బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంతు తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. బంగారు హనుమంతుపరంగా మాజీ మంత్రి బి.శ్రీరాములు, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డిలు కూడా ప్రచారంలో పాల్గొని గ్రామగ్రామాల్లో మెరుపు సంచారం చేస్తూ బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం కనిపించింది. తాలూకాలోని కృష్ణానగర్, దౌలత్‌పురా, వెంకటగిరి, జైసింగ్‌నగర్ గ్రామాల్లో బహిరంగ సభల్లో మాజీ మంత్రి శ్రీరాములు, గాలి జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడారు. శోషిత, దళిత వర్గాల ప్రజల అభివృద్ధికై కేటాయించిన నిధులను బళ్లారి జిల్లా మంత్రిగా ఉన్న నాగేంద్ర తదితర కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు కొల్లగొట్టి దిగమింగారని, ఇప్పుడు ఓట్ల కోసం అదే ఎస్టీ సముదాయాల ప్రజల వద్దకు వెళ్తుండడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కార్పొరేషన్‌లకు చెందిన నిధులను లూటీ చేసి మేము తప్పే చేయలేదని అంటున్నారని విమర్శించారు. ఇటువంటి వారికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, సండూరు ఉప ఎన్నికలో బీజేపీకి ఓటు వేయడం ద్వారా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం గడిచినా ఎక్కడా ఒకింత అభివృద్ధి కూడా చేయకపోగా, నిండా అవినీతి, అక్రమాల్లో మునిగిపోయారని శ్రీరాములు ఆరోపించారు. ఈ సందర్భంలో గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంతు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.దివాకర్, స్థానిక బీజేపీ నాయకులు, పదాధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా శ్రీరాములు, గాలి జనార్ధన్‌రెడ్డి, అభ్యర్థి బంగారు హనుమంతును గ్రామాల ప్రజలు ఎడ్ల బండిపై ఊరేగించడం కనిపించింది.

# వెన్ను నొప్పితో బాధపడుతున్న నటు దర్శన్

- బళ్లారి విమ్స్ ఆస్పత్రిలో స్కానింగ్ పరీక్షలు



నటుడు దర్శన్ (ఫైల్ ఫోటో)

**బళ్లారి, అక్టోబర్27, ప్రభాతవార్త;**

రేణుకాస్వామి అనే వ్యక్తి హత్య కేసులో బళ్లారి జైలులో ఉన్న కన్నడ సినీ నటుడు దర్శన్ కొన్ని రోజులుగా వెన్ను నొప్పితో బాధ పడుతున్నాడు. నొప్పి తీవ్రం కావడంతో పోలీసు బందోబస్తు నడుమ అతడిని బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యనిపుణులు వెన్నెముక స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. తగిన ఔషధాలు తీసుకోవాలని సూచన చేశారు. వెన్ను నొప్పి నివారణకు అవసరమైన మెడికల్ కాట్ బెడ్, దిండు అందజేసినా, నిద్ర రావడంలేదని దర్శన్ జైలు అధికారులకు తెలిపినట్లు సమాచారం. వైద్యులచే ఫిజియోథెరపి చేసినా ఫలితం కనిపించకపోగా, నొప్పి నివారణకు ఔషధాలు అందజేసిన తనకు నొప్పి తగ్గలేదని అధికారులతో చెప్పినట్లు తెలిసింది. విమ్స్ ఆస్పత్రి న్యూరోవిభాగం వైద్యాధికారులు ధ్రువీకరించిన స్కానింగ్ రిపోర్టు ప్రకారం వెన్నెముక ఎముకలో ఒకవైపు శస్త్ర చికిత్స దర్శన్‌కు అవసరమని సూచించినట్లు తెలిసింది. అయితే దర్శన్ మాత్రం బళ్లారిలో తనకు సర్జరీ అవసరం లేదని, బెంగళూరుకు పంపితే అక్కడ ప్రయివేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేసుకుంటానని దర్శన్ జైలు అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు, బెంగళూరుకు షిఫ్ట్ చేయాలని కూడా కోర్టుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు దర్శన్ న్యాయవాది, కుటుంబ సభ్యులు యోచిస్తున్నట్లు తెలిసింది.

# ఆన్‌లైన్ ప్రేమ వివాహానికి ప్రపోజల్ పెట్ట 32లక్షలు దోచుకున్న ఘరానా యువతి సైబర్‌క్రైమ్ వంచన

**బెంగళూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి**

కర్ణాటకలో అందుబాటులో ఉన్న కంప్యూటర్ టెక్నాలజీను వినియోగించుకుంటున్న సైబర్ నేరగాళ్ల రకరకాలుగా యువకులను ఉద్యోగస్తులైన ఐటీ ఇంజనీర్లను పారిశ్రామికవేత్తలను వంచిస్తూ లక్షల రూపాయలను దోచుకుంటున్నారు. తాజా ఉదాహరణగా బెంగళూరులోని హెగ్గనహళ్లికు చెందిన ప్రదీప్ అనే యువకుడు ఆన్‌లైన్ ఛాటింగ్‌లో కేరళకు చెందిన ఒక సుందరమైన యువతితో పరిచయం పెంచుకుని ఛాటింగ్ జరిపితే సదరు యువతి ఈ యువకుడితో ప్రేమ వివాహం ప్రపోజల్ పెట్టింది. దీంతో యువతి ప్రపోజల్‌తో పొంగిపోయిన యువకుడు ఆమెను వివాహం చేసుకుంటానని చెప్పి ఛాటింగ్ సంబంధం కొనసాగించాడు.

నెమ్మదిగా యువకుడిపైన అదుపు సాధించిన కేరళ యువతి ఈ యువకుడిని స్టాక్‌మార్కెట్లపైన డబ్బు మదుపు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని నమ్మబలికి నెమ్మదిగా ముగ్గులోనికి దింపింది. యువతి ప్రేమపిచ్చిలో పడిన యువకుడు సుమారు 32లక్షల రూపాయలను ఆన్‌లైన్ స్టాక్‌మార్కెట్ షేర్లపైన పెట్టుబడి పెట్టాడు. అయితే ప్రారంభంలో కొంత లాభాంశాన్ని చూపిన నకిలీ స్టాక్‌బ్రోకర్లు యువతి సాయంతో మరింతగా పెట్టుబడి పెట్టించారు. ఒక శుభకరమైన రోజున హెగ్గనహళ్లి యువకుడితో యువతి ఆన్‌లైన్ ఛాటింగును నిలిపివేసిన యువతి 32లక్షలతో కనుమరుగైంది. సైబర్ వంచనకు గురైనట్లు యువకుడు ఆదివారం మీడియా ముందు లబోదిబోమన్నాడు. అయితే అప్పటికే సమయం దాటిపోయింది. సైబర్ నేరగాళ్లు తమ ఫోన్లను స్విఛ్ఛాఫ్ చేసి యువకుడిని మోసగించారు. తాను సైబర్ వంచనకు గురయ్యానని యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేసే పనిలో ఉన్నాడు.

# అస్తవ్యస్థతకు నిలయం కుమ్మరి కాలనీ

- దోమలకు నిలయంగా మారి..రోగాల భారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది



కోటలోని కుమ్మరి వీధిలో ఖాళీ స్థలాల్లో ఏ పుగా పెరిగిన పిచ్చి మొక్కలు

**రాయదుర్గం రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

పట్టణంలోని కోటలో ఉన్న కుమ్మరి వీధిలో అస్తవ్యస్థతకు నిలయంగా మారింది. కాలనీలో ఎటు చూసినా ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దోమలకు నిలయంగా మారాయి. దీంతో కాలనీలో ప్రజలు రోగాల భారిన పడుతున్నట్లు వాపోతున్నారు. కాలనీలో ఎటు చూసినా ఖాళీ ప్రదేశాల్లో రాళ్లు, రప్పలు, పిచ్చి మొక్కలు ఇలాంటి దృశ్యాలు ఎన్నో ఉన్నాయి. కాలనీలో ఇప్పటికే ప్రజలు రోగాల భారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నట్లు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ కార్మికులు నిత్యం కాలనీలోకి వచ్చిన వారానికి ఒకసారి మాత్రమే కాలువలను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలను తొలగించాలని కాలనీ వాసులు కార్మికులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా వెళ్లడం నిత్యకృత్యంగా మారిందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మ ఒక్కలను తొలగించి, రడైనేజీలను శుభ్ర పరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లి కాలనీ ప్రజలు, రోగాల భారిన పడకుండా చూడాలని కాలనీ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ఈతకు వెళ్లి యువకుడు మృతి

**రాయదుర్గం, అక్టోబర్ 27 ప్రభాతవార్త**



మృతి చెందిన కళ్యాణ్‌రామ్

స్నేహితులతో కలిసి సరదాగా ఈత ఆడదామని వెళ్లి నీటిలో ఈతాడుతూ ఇరుక్కు పోయి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు పట్టణ శివారు ప్రాంతంలోని బిటిపి లే అవుట్‌లో కళ్యాణ్‌రామ్(19) స్నేహితులతో కలిసి నీటి కుంటలో సరదాగా ఈతాడుతూ ఇరుక్కుపోయి మృత్యువాత పడ్డారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తల్లిదండ్రులు బంధువులు నీటి కుంటలో పడినట్లు తెలుసుకోవడంతో నీటి కుంటలో వెళ్లి వెతుక సాగారు. అయితే అప్పటికే అట్టడుగు గల నీటి మట్టంలో మృతుడు ఉన్నట్లు గుర్తించి బంధువులు స్థానిక లే ఔట్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కళ్యాణ్‌రామ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో మృతుడి తల్లిదండ్రుల ఆవేదన పలువురిని కల్చివేసింది. గత కరోనా సమయంలో మృతుడి అన్న శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు క ళ్యాన్‌రామ్ తొమ్మిదవ తరగతి చదువుకుంటూ తల్లిదండ్రులకు ఆసరాగా కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చేవాడు అన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థుల ప్రతిభ

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**



జ్ఞాపికలు, సర్టిఫికేట్లు అందుకొంటున్న విద్యార్థులు రిజ్వానా, హన్సిక, సాత్విక్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్సు సంబరాల్లో ఉరవకొండ ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్ర ధా నో పా ధ్యా య ు లు యు.వీరన్న తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రిజ్వానా, 9వ తరగతి చదువుతున్న సాత్విక్, 8వ తరగతి చదువుతున్న హన్సిక్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడితోపాటు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# దీపావళి వెలుగులు ప్రతి ఇంట్లో ప్రసరించాలి

- త్రైత సిద్ధాంత భగవద్గీతపై విస్తృతంగా ప్రచారం



భగవద్గీత పై ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో ప్రసరించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉరవకొండ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం కమిటీ ఉరవకొండ అధ్యక్షుడు రామాంజినేయులు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు ఉరవకొండ పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తారని అందుకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని కోరారు. శరీరం, బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపాలు వెలిగించాలన్నారు. మనం నివశించే ఇళ్లను మానవ శరీరంతో పోలిస్తే ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం అనేది పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణవేణి, ఉమాదేవి, ఎల్లమ్మ, సువర్ణ, ప్రవల్లిక, సుమతి, సుజిత, లక్ష్మి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండలపరిధిలోని చిగిచెర్ల విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని గ్రామాలలో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎఈ జానకి రామయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఉపకేంద్రంలో యంత్రాల నిర్వహణ పనులు తనిఖీ చేయడం సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని చిగిచెర్ల ఉపకేంద్రంలో గల గ్రామాలలో విద్యుత్ సరఫరాను నిలుపుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# గొర్రెల మందపై దూసుకెళ్లిన లారీ

- లారీ చక్రాల కింద నలిగిపోయి 70 గొర్రెలు మృతి
- జీవనాధారం దెబ్బతిందని గొర్రెల యజమానులు ఆవేదన



లారీ ఢీకొనడంతో మృతి చెందిన గొర్రెలు

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

గొర్రెల మందపై లారీ దూసుకెళ్లిన ఘటనలో 70 దాకా గొర్రెలు మృతి చెందాయి. ఘటన ఉరవకొండ పట్టణ శివారు అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చోటు చేసుకుంది. ప్రమాదం కారణంగా 9 లక్షల రూపాయలదాకా ఆస్తినష్ట జరుగగా ఘటనకు సంబంధించి గొర్రెల కాపరులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...

కర్నాటక రాష్ట్రం సిడిగినమలె గ్రామానికి చెందిన నాగరాజు, నటరాజు, బచ్చలయ్య, రమేష్ తమ 600 గొర్రెలను కూడేరు మండలం మరుట్లవద్ద మేపుకు వచ్చి శనివారం రాత్రి పట్టణ శివారులోగల వెంకటేశ్వర గ్రానైట్స్ దుకాణంవద్దగల ఖాళీ ప్రదేశంలో బస చేశారు. ఈక్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున గొర్రెల మందతో జాతీయ రహదారి గుండా స్వగ్రామానికి బయలుదేరగా అనంతపురం వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన చెన్నై నుండి హొస్పెట్‌కు వెళుతున్న లోడ్ లారీ ఒక్కసారిగా గొర్రెల మందపై దూసుకెళ్లింది. దీంతో మందకు కాపలా కాస్తున్న కాపరులు పక్కకు పరుగులుపెట్టి ప్రాణాలు దక్కించుకోగా ప్రమాదంలో 30 దాకా గొర్రెలు, పొట్టేళ్లు పూర్తిగా రోడ్డుపై నలిపోగా మరో 40 దాకా గొర్రెలు శరీర అవయవాలు విరిగిపడి ప్రమాదం జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే మరణించాయి. ప్రమాదానికి కారణమైన లారీను దాని డ్రైవర్ అక్కడే నిలిపివేసి ఉండిపోయాడు. ఈ ప్రమాదంలో దాదాపు 9 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగిందని గొర్రెల యజమానులు తెలిపారు. కాగా గొర్రెల యజమానుల్లో ఒకరైన బచ్చలయ్య తనకున్న 1.5 ఎకరాల భూమిని అమ్మి గొర్రెలను కొనగోలు చేసి వాటిని పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం. సీఐ సురేష్‌బాబు, ఏఎస్ఐ పాల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

# రైతుల భూములు లాక్కొని ఎయిర్‌పోర్టుకు కేటాయించడంపై పోరాటం ఆగదు

- రైతుసంఘం నాయకుడు చాగనూరు మల్లికార్జునరెడ్డి



రైతుల సభలో ప్రసంగిస్తున్న రైతు సంఘం నాయకుడు చాగనూరు మల్లికార్జునరెడ్డి

**బళ్లారి, అక్టోబర్27, ప్రభాతవార్త**

తాలూకాలోని బళ్లారి–మోకా రోడ్డులో నిర్మించతలపెట్టిన విమానాశ్రయానికి చాగనూరు, సిరివార గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల ఫలవంతమైన భూముల్ని రైతుల నుంచి లాక్కొని కేటాయించారని రైతు పోరాట సమితి నాయకుడు చాగనూరు మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రాఘవ కళా మందిరంలో జరిగిన రైతు సంఘం ప్రథమ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. దీనికి విరుద్ధంగా పోరాటం జరిపిన రైతుల్ని జైలుకు పంపారని, నానా విధాలుగా హింసకు గురి చేశారని, అయినా రైతుల పోరాటం ఆగదని హెచ్చరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కొరకు స్వాధీన పరుచుకున్న భూమిలో ఇప్పటివరకు ఒక ఇటుక కట్టడం కూడా జరగలేదని, ప్రభుత్వంచేత అది సాధ్యంకావడం లేదన్నారు. గత వేసవిలో రైతుల పంటలకు నీరు వదలకుండా జలాశయం ఖాళీగా ఉన్నదని చెప్పారు. రైతుల పోరాటంలో భాగంగా బళ్లారి బంద్ చేసినందుకు గానూ 25 రోజులపాటు పంటలకు నీటిని వదిలారని, పోరాటం నుంచి దేనినైనా సాధించవచ్చునని రైతులు తెలుసుకోవాలని, మన సమస్యల పరిష్కరణకు పోరాటం ఒక్కటే మార్గమని చెప్పారు. సమ్మేళనంలో భాగంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపిన ఆయన, అన్ని జిల్లాలకు 200కేవీ విద్యుత్ సరఫరా కార్యాన్ని ప్రారంభించాలని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఖర్చులను దృష్టిలో పెట్టుకుని కనీస మద్దతు ధరను పెంచి ఆలస్యం చేయకుండా జారీలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పారిశ్రామికాభివృద్ధికై వశపరుచుకుని ఖాళీగా ఉన్న భూముల్ని భూమిలేని నిరుపేద రైతులకు పంచి పెట్టాలని, బళ్లారిలో మిరపకాయల మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలని, ఆయా జిల్లా కేంద్రాల్లో మిర్చి మార్కెట్‌లను తెరవాలని డిమాండ్ చేశారు. చిక్కబళ్లాపుర జిల్లాలో పండిస్తున్న ద్రాక్ష, సపోటా, జామకాయల పంటలను కాపాడేందుకు ఏపీఎంసీలలో కోల్డ్ స్టోరోజీలను ప్రారంభించాలని చెప్పారు. కోలార్, చిక్కబళ్లాపుర, తుమకూరు, చిత్రదుర్గ జిల్లాల్లో క్రషర్ల కారణంగా రైతుల పంటలకు విఘాతం కలుగుతున్నదని, పంటలు నష్టపోయిన రైతులకు తగు పరిహారం చెల్లించే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది రైతులు, రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పుష్పగిరి అసుపత్రి-లయన్స్‌క్లబ్ సంయుక్త అధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- 40 మంది రోగులను పరీక్షించి 18 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తింపు



లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటిరోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలోని లిటిల్ రోజెస్ ఉన్నత పాఠశాల అవరణలో అదివారం కడప పుష్పగిరి కంటి అసుపత్రి, కళ్యాణదుర్గం లయన్స్ క్లబ్ సంయుక్త అధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా అసుపత్రి కంటి వైద్య నిపుణులు కళ్యాల చిన్న మల్లయ్య కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. 40 మంది కంటి రోగుల్లో 18 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడుతూ కంటి శుక్లాలు ఉన్న రోగులకు ఉచితంగా కంటి అపరేషన్లు చేస్తామని, ఉచిత బస్సు సౌకర్యంతో కడపకు తీసుకెళ్లి వైద్యసేవలు అందించి, తిరిగి వారిని గ్రామాలకు చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున, జోనల్ చైర్మన్ జ్ఞానభారతి రమేష్‌బాబు, కార్యదర్శి కంబాల తిమ్మారెడ్డి, కోశాధికారి జయన్న, అసుపత్రి కో–అర్డినేటర్ మల్లికార్జునలు పాల్గొన్నారు.

# ట్రూఆఫ్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం బాదుడే బాదుడు..!

- నాలుగున్నర నెలలకే ప్రజలపై రూ.6,072 కోట్ల భారంవేసిన చంద్రబాబు
- ధ్వజమెత్తిన ఎమ్మెల్సీవై.శివరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

నిత్యవసరాల ధరలు మండిపోతుండగా ఏమాత్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం ఇంధన సర్దుబాటు (ట్రూఆఫ్ చార్జ్) చార్జీల పేరుతో కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై ఏకంగా 6,072 కోట్ల రూపాయల పెనుభారం వేస్తోందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ళలో విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ సార్వత్రిక ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు కేవలం నాలుగున్నరేళ్ళలోనే నయవంచన చేస్తున్నారని ఒక్కో యూనిట్‌పై ఏకంగా 1.58 రూపాయలను పెంచడం దారుణమని ఆక్షేపించారు. విద్యుత్ చార్జీల పెంపు పేద, మధ్యతరగతి జీవితాలపై ముఖ్యంగా రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని మండిపడ్డారు. ఉచిత పంటల బీమాకు మంగళం పాడి రైతులకు నష్టం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వలేదని వాపోయారు. మాట తప్పడం, సమస్యలు వచ్చినపుడల్లా ప్రజల దృష్టిని మరల్చడంకోసం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా విద్యుత్ చార్జీలపై పెంపుకు కారణం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమంటూ కొత్త డ్రామాకు తెర లేపారని విమర్శించారు. నవంబర్ నుంచి ఏకంగా 15 నెలలపాటు ట్రూఆఫ్ చార్జీల పేరుతో భారం మోపాలన్న నిర్ణయం దారుణమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. దాంతోపాటు కరెంటు వాడకపోయినా రూ.50 కనీస చార్జీ వసూళు చేసే సంప్రదాయానికి కూడా కూటమి ప్రభుత ్వం తెరతీసిందన్నారు. విద్యుత్ బిల్లులో శ్లాబ్‌ల విధాన సృష్టికర్త కూడా చంద్రబాబేనని గుర్తు చేశారు. 2014–19 మధ్య కూడా చంద్రాబు విద్యుత్ చార్జీలు పెంచారంటూ 76 యూనిట్ల విద్యుత్‌కు 2015–16లో రూ.140.10 బిల్లురాగా అది 2018–19 నాటికి రూ.190కు పెరిగిందని ఉదహరించారు. కూటమి ప్రభుత్వం రైతుల బాగోగులు పట్టించుకోవడం మానేసిందని, పంటనష్టం జరిగితే పరిహారం చెల్లించాల్సిన అవసరం లేకుండా పంటల ఈ–క్రాప్ బుకింగ్ కూడా ఆపేశారని ఆరోపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉచిత పంటల బీమా పక్కాగా అమలు చేయడమే కాకుండా, ఏ సీజన్ ముగిసేలోగా ఆ సీజన్‌లోనే పంట నష్టానికి పరిహారం అందించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, మాజీ ఎంపీపీ వి.రమణారెడ్డి, జె.రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ జయచంద్రనాయుడు, కాకర్ల నాగేశ్వరరావు, నెరమెట్ల తిప్పారెడ్డి, జయేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, ఆమిద్యాల చెన్నబసన్నగౌడ్, శివలింగ, బోయ రాంబాబు, దిద్దేకుంట సూరి, మహాలింగ, రామచంద్ర, లాలెప్ప, గురుస్వామి, కేశన్న, ముష్టూరు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ నగర పద సంచలన్



కార్యక్రమం మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధి

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పద సంచలన్ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా జరిగింది. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఖండ కార్యవహ వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా ఉరవకొండ చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వందలాదిగా కార్యకర్తలు సంప్రదాయ దుస్తులు ధరించి కర్రలతో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, పౌర సమాజం యొక్క విలువలను కాపాడుకొంటూ ఆదర్శాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. హైందవ ధర్మాన్ని పరిరక్షించుకొంటూ దేశ ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# మొదలైన ఉరగాద్రి బాలోత్సవం పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్.కె.ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తిరుపతయ్య

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవాని ్న పురస్కరించుకొని నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉరగాద్రి బాలల దినోత్సవం పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జూనియర్ విభాగంలో 4,5,6 తరగతులకు చెందిన విద్యార్థులు, సీనియర్స్ విభాగంలో 7,8,9 తరగతుల విద్యార్థులకు రంగోలి, స్కిప్పింగ్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, పేపర్ క్రాఫ్ట్ అనే అంశాల్లో పోటీలు నిర్వహించగా 350 మందికిపైగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం నిస్వార్థ ఫౌండేషన్ ఛైర్మెన్ తాటికొండ వెంకట్ అధ్యక్షతన జరుగగా ఎస్.కె.ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీదేవి, శైలజ, నిర్మల, భాగ్య, సుజాత, వేణుగోపాల్, రాజశేఖర్, తరుణ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంగా మహిళా రైతు మృతి

**ఉరవకొండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త**



మృతి చెందిన బసాపురం వరలక్ష్మి

మిరప పొలానికి నీరు పెడుతూ విద్యుదాఘాతానికి గురై మహిళా రైతు బసాపురం వరలక్ష్మి మృతి చెందిన ఘటన ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లులో ఆదివారం మధ్యాన్నం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... విడపనకల్లు మండలంలోని హావళిగి గ్రామానికి చెందిన రైతు దంపతులు పెన్నయ్య, వరలక్ష్మి విడపనకల్లులో 5 ఎకరాలు భూమిని కొనగోలు చేసి అందులో మిరపను సాగు చేస్తున్నారు. ఈక్రమంలోనే ఆదివారం మధ్యాన్నం మహిళా రైతు వరలక్ష్మి తన అత్తతో కలిసి పొలానికి వెళ్లి పంటకు నీరు పెడుతుండగా పొలం కంచెకు విద్యుత్ ప్రసరణ జరిగి కంచెకు ఆమె చేయి తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. విడపనకల్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## నవజాత శిశువుల సంరక్షణపై సదస్సు



సెమినార్‌లో పాల్గొన్న వైద్యుల బృందం

**హిందూపురం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా నవజాత శిశువైద్యశాల సమాఖ్య వారు "కంగారు మదర్ కేర్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా" వారి సహకారంతో నవజాత శిశువుల రక్షణకు ప్రతి తల్లి, తండ్రి, కుటుంబసభ్యులు పాటించాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై శుక్ర, శనివారాల్లో సెమినార్ ఏర్పాటు చేశారు. సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కేశవులు మాట్లాడుతూ బరువు తక్కువగా నెలలు నిండకుండా పుట్టిన పసికందులను ప్రసవించిన తరువాత ఎదపైన రోజులో 8 గంటలు వేసుకుని బిడ్డ 2.5 కిలోల బరువు వచ్చేంత వరకు చూసుకొన్నట్లైతే అలాంటి పసికందులను కాపాడుకోవచ్చన్నారు. దీనివల్ల పసికందుల రక్షణకు ఇంక్యూబేటర్, వ్వార్మెర్ తదితర వ్యయంతో కూడిన పరికరాలు అవసరం తగ్గుతుందన్నారు. 26వతేదీ ఆశా కార్యకర్తలకు, నర్సింగ్ సిబ్బందికి, 27న చిన్నపిల్లల వైద్యులు, స్త్రీల వైద్య నిపుణులకు శిక్షణ ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నుండి ప్రొఫెసర్ శశివాణి బృందంతో వచ్చి ఈ సదస్సు నిర్వహించారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు కవాత్



ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సరస్వతీ విద్యామందిరంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అమరాపురం ఖండ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ప్రముఖ వీధుల్లో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటాన్ని రంగురంగుల పూలతో అలంకరణ చేసి ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి పథసంచలన్, సార్వజనికోత్సవ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా సరస్వతీ విద్యామందిరం పాఠశాల ఆవరణలో బృహత్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆర్‌ఎస్‌ఎస్ యొక్క ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఎస్‌ఐ రామాంజినేయులు, కానిస్టేబుల్ శ్రీరంగప్ప, తదితరులు బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో వాల్మీకి జయంతి వారోత్సవాల్లో భాగంగా వేడుకలను ఆలూడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహాన్ని వివిధ రకాల పూలతో చూడముచ్చటగా అలంకరించారు. వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా రా ష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకల్లో పాల్గొని వాల్మీకి గురించి ప్రసంగించారు. వాల్మీకి రామాయణాన్ని రాసి ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని, వాల్మీకి అడుగుజాడల్లో యువత నడవాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకి రామాయణాన్ని ఆకలింపు చేసుకుంటే ఎలా జీవించాలో తెలుస్తుందన్నారు. ఆకతాయిగా ఉన్న వాల్మీకి రామాయణాన్ని రచించారంటే వారి పట్టుదల, కృషి అలా ఉంటుందని, వారి అడుగు జాడలోట్ల నడిచి ఆదర్శ ప్రాయంగా యువత ఉండాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు టిడిపి ప్రధాన కార్యదర్శి జయరామ్, మంజునాథ్, శివప్ప, తిప్పేస్వామి, మాజీ ఎంపిపి బసవరాజు, నరసింహమూర్తి, గిరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో స్థానిక మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. సాయిదీరజ్, నందిని, హితేష్‌వర్ధన్‌లు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్ ఉషా, విద్యా కమిటీ ఛైర్మన్ పవన్‌యాదవ్‌లు అభినందించారు.

## ఆగని అఘాయిత్యాలు..కఠిన చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మహిళలు, దివ్యాంగులు, విద్యార్థినిలుపై అత్యాచారాలు, అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని హరిత దివ్యాంగులు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పతక మేరకు ఈ ఆకృత్యాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, కవిత, మౌనిక, చంద్రకళ, రేష్మ, మంజుభార్గవి, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కులం ఏదైనా పూజలు నిర్వహించే వారిని అర్చకులుగా గుర్తించాలి

**- హాజరైన మహాశక్తిపీఠం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్ష్మీవరప్రసాద్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గౌరవాధ్యక్షులు

**గోరంట్ల, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పూజలు నిర్వహించే అర్చకులకు కులాలకు అతీతంగా గౌరవవేతనం ఇవ్వాలని దూప దీప నైవేద్యాలకు ప్రభుత్వం నెలవారి వేతనం చెల్లించాలని మహాశక్తి పీఠం రాష్ట్ర గౌరవాధ్యక్షులు లక్ష్మీవరప్రసాద్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోరంట్ల మండలంలోని వెంకటరమణపల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో మహాశక్తి పీఠం జిల్లా స్థాయి ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు శివరాం నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో అన్ని మండలాల నుండి మహాశక్తి పీఠం పూజారులు, అమ్మవారి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్ద ఆలయ స్థలదాత పూల జనార్ధన్ గౌరవ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీవరప్రసాద్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పూజారులు అంటే ఒక సామాజిక వర్గం వారేనని ప్రభుత్వం గుర్తించడం తప్పని ఆలయాల్లో అనునిత్యం పూజలు నిర్వహిస్తున్నటువంటి పూజారులను సైతం కులాలకు అతీతంగా గుర్తించి వారికి సైతం గౌరవవేతనం ఇవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.

## దేశ భద్రతలో సైనికులమవుదాం

**- హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర సేవా ప్రముఖ్ కేశవ్‌జి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర నాయకులు

**గోరంట్ల, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

హిందువులంతా స్వయం సేవకులుగా మారి దేశ రక్షణలో సైనికుల్లా ఉండా ల్సిన అవసరం ఎంతైనా వుందని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాయత్తం కావా లని ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర సేవా ప్రముఖ్ కేశవ్‌జి పిలుపునిచ్చారు. గోరంట్ల పట్టణం లోని సక్సెస్ స్కూల్ ఆవరణలో ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్ కార్యకర్త ఏఎన్‌కె డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర నాయకులు కేశవ్‌జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవకుల పాత్ర చాలా కీలకమైందని దేశంలో అనేక రంగాల అభివృద్ధి కోసం ఆర్‌ఎస్‌ఎస్ కీలకపాత్ర పోషించిందని రాజకీయ రంగంలో భాగంగా భారతీయ జనతాపార్టీ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెంపుల లక్ష్మినారాయణ, విహెచ్‌పి మాజీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు బైసాని శ్రీనివాస్‌గుప్తా, పివి చలపతి, చంద్రశేఖర్‌రెడ్డి, బొట్టు శ్రీనివాసులు, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, రెడ్డప్ప, వెంకటరెడ్డి, విద్యామందిర్ నరసింహులు, హరినాథ్‌రెడ్డి, రమేష్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో వాల్మీకి జయంతి వేడుకలు



జ్యోతులు మోస్తున్న మహిళలు

**లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండలంలోని సి.వెంకటాపురం గ్రామంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అలంకరించిన జ్యోతులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి వాల్మీకి విగ్రహం వద్ద వుంచారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో వాల్మీకి సోదరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించుకోవాలని సూచించారు. అప్పుడే సమాజంలో వాల్మీకులు గుర్తింపబడుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వాల్మీకి సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో అధికమైన దోమలు

**-నివారణ చర్యలు తీసుకపోతే విషజ్వరాలు వచ్చే అవకాశం**

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్**



వసతిగృహం పక్కన ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

**లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపంలో వున్న బాలికల వసతి గృహంలో దోమలు రోజురోజుకు పెరుగుతున్నట్లు పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వర్షాలు అధికం కావడంతో వసతి గృహానికి చుట్టుపక్కల కలుపుమొక్కలతో పాటు గడ్డి అధికంగా పెరిగింది. పచ్చగడి అధికం కావడంతో దోమలు రోజురోజుకు అధికమవుతున్నాయి. కిటికీలు వేస్తే ఉక్కపోత కావడంతో కిటికీలు తెరవాల్సిన పరిస్థితి నెలకొంది. కిటికీలు తెలిసిన వెంటనే ఆ చుట్టుపక్కల వున్న దోమలు కూడా వసతిగృహంలోకి వెళుతున్నాయి. విద్యార్థులు దోమకాటకు గురైతే విషజ్వరాలు వచ్చే అవకాశం లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదిక

**గుంతకల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలో సోమవారం ఉదయం 9 గంటలకు ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించనున్నట్లు ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గత మూడు రోజుల క్రితం ఏలుకుంట్ల సర్పంచు కుమారుడు దామోదర్ తన పొలంలో మామిడి చెట్లల్లో ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తూ ట్రాక్టర్ తిరగబడి మృతి చెందిన సంఘటన తెలుసుకున్న మాజీ ఎ మ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆ గ్రామ సర్పంచు గంగమ్మ స్వగృహానికి వెళ్లి ఘటన వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సాయంగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఏ సందర్భ:లోనైనా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలియజేశారు.

## నాటుసారా ఊటను ధ్వంసం చేసిన పోలీసులు



నాటుసారా ఊటలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఓబులనాయనపల్లి తండాలో ఆదివారం ధర్మవవరం గ్రామీణ సిఐ ప్రభాకర్, ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా నాటుసారా విక్రయం చేసే వారి గృహాలు తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా ఊరి బయట ప్రాంతంలో కాంచుతున్న 50 లీటర్ల నాటుసారా ఊ టను కనుగొని వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్తులతో సిఐ ప్రభాకర్, ఎస్సై శ్రీనివాసులు, ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులతో మాట్లాడుతూ.. .గ్రామస్తులు మద్యానికి బానిస కాకుండా గొడవలకు దూరంగా ఉంఆలని వారు గ్రామస్తులకు తెలియజేశారు. అలాంటి ఘటనలకు ఎవరైనా పాల్పడితే నాటుసారాయి తయారు చేసిన వాటిని అమ్మిన సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలియజేశారు.

## అన్నదాన సత్రానికి 35 బస్తాల బియ్యం వితరణ



అన్నదాన సత్రాన్ని బియ్యం ప్యాకెట్లు అందచేస్తున్న దాత

**లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రం లేపాక్షిలో వెలసిన శ్రీవీరభద్రస్వామి అన్నదాన సత్రానికి చిక్‌బల్లాపూర్‌కు చెందిన దాతలు కెవెల్ నారాయణప్ప, కెఆర్ అనిల్‌కుమార్, జివి గంగాధర్, శ్రీనివాస్‌మూర్తి, వెంకటేష్‌లు దాదాపు 40 వేల రూపాయల విలువ చేసే 35 బస్తాల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన సత్రంకు ప్రతి శని, ఆదివారాల్లో వేలాది మంది వస్తుంటారని వారి ఆకలి తీరుస్తుందన్నారు. కమిటీ సభ్యులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారంలో రెండు రోజుల పాటు పర్యాటకుల కోసం కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బండారు శంకర్

**గుంతకల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

నవంబర్ 5న అనంతపురంలో తలపెట్టిన మాదిగల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ హాజరవుతారన్నారు. ఆదివారం పట్టణంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశాన్ని ఆ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ రామాంజినేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక :**

మండల మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పంచాయితీరాజ్ ఏఇ ఫణిభూషణ్, ప్రధాన కార్యదర్శిగా మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విద్యుత్‌శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ వై.రామదాసు, గౌరవాధ్యక్షులుగా ఎంపిడిఓ బి.వీర్రాజు, అదనపు ప్రధాన కార్యదర్శిగా కండక్టర్ ముండ్ల మల్లయ్య, కోశాధికారిగా లోకోపైలెట్ జిటిఆర్ కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శులుగా జి.రమేష్, ఎం.రాజ్‌కుమార్, కె.ఉదయ్‌భాస్కర్, సి.యల్లన్నతో పాటు మరి కొందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి**



సభ్యత్వ నమోదు చూపుతున్న టిడిపి నేతలు

**కంబదూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం ఓబుగానిపల్లి, జక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలలో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ శివన్న, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి టిడిపి సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు, నాయకులు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రూ.100 వంతున చెల్లించి దాదాపు 700 మంది టిడిపి శాశ్వత సభ్యత్వం పొందినట్లు నాయకులు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వ నమోదు కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మాజీ సర్పంచు శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, తిమ్మరాయుడు, సురేంద్ర, నరేష్, ఎర్రిస్వామి, మల్లికార్జున, శ్రీకాంత్, సదా, శీన, శమన్న, సుబ్బరాయుడు, రాము, ఎర్రిస్వామి, గోపాల్, వెంకటేష్, రజనీకాంత్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక కోర్టు తీర్పు పట్ల హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

**గుంతకల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

దళితులపై దాడి కేసులో కర్ణాటక సెషన్ కోర్టు 98 మందికి జీవితఖైదు విధిస్తూ తీర్పు ఇవ్వడం పట్ల దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని రైల్వే ఎస్‌సి, ఎస్‌టి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ణాటకన రాష్ట్రం కొప్పల్ జిల్లా మరకుంబీ గ్రామంలో 2014 ఆగస్టు 8న సినిమా టికెట్ కొనే విషయంలో అగ్రవర్ణాలు దళితులపై దాడులు జరిపి ఇళ్లను తగలబెట్టారన్నారు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం ఈ నెల 24న 98 మందికి జిల్లా సెషన్‌కోర్టు జీవితఖైదు విధించిందని తెలిపారు. పదేళ్ల పాటు పోరాటం చేసిన దళితులు సహకరించిన కర్ణాటక పోలీసులకు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో చట్టాలు వున్నప్పటికి దళితులను ఇప్పటికీ దేవాలయాల్లో ప్రవేశానికి నిరాకరిస్తుండడం బాధాకరమన్నారు. ఇతర రాష్ట్రాలను స్ఫూర్తిగా తీసుకుని ఇక్కడ కూడా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్టులను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి దళిత సమితి అధ్యక్షులు ఎం.మహేంద్ర, ఎంఆర్‌పిఎస్ నాయకులు భీమలింగ, న్యాయవాది కోరి చంద్రశేఖర్, నాయకులు మల్లికార్జున, ఎర్రిస్వామి, రామచంద్ర, రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా మీరే మాకు న్యాయం చేయాలి



ఎమ్మెల్యేకి విన్నవించుకుంటున్న డ్వాక్రా మహిళలు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుభ కార్యం వెళ్లి వస్తున్న సందర్భంలో కళ్యాణదుర్గం మండలం మల్లికార్జున పల్లి గ్రామస్తులు అయ్యా ఎమ్మెల్యే సార్ కూలీ నాలి వెళ్లి రూపాయి రూపాయి కూడబెట్టి సంఘాలకు కడితే బ్యాంకు వారు అనిమేటర్ కలిసి రూ.70 లక్షలు కాజేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు విన్నవించారు. మీరు మాకు న్యాయం చేయాలని వేడుకొన్నారు. సహాయం కాదు అది నా బాధ్యత మీకు తప్పకుండా న్యాయం చేస్తా అని వారికి హామీ ఇచ్చారు.

## ఉచితకంటి వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లిటిల్ రోజెస్ హై స్కూల్ ముదిగల్లు రోడ్డులో కళ్యాణదుర్గం పట్టణం, చుట్టు పక్కల గ్రామాలలో కంటికి సంబంధించిన ఆరోగ్యం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారి కోసం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో 40 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారిలో 18 మందికి ఆపరేషన్ అవసరమని వైద్య సిబ్బంది ధృవీకరించి, కంటి ఆపరేషన్ కోసం వారిని నగరంలోని శ్రీపుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పగడాల మల్లికార్జున, కంబాల తిమ్మారెడ్డి, లక్ష్మినారాయణ, కళ్యాల చిన్న మల్లప్ప, మల్లికార్జున, పుష్ప కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

**శెట్టూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచన మేరకు శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీల పార్టీ సభ్యత్వాన్ని ప్రారంభించి సభ్యత్వం చేసుకొన్న వారికి ప్రమాద భీమా రూ.5లక్షల, తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, మాజీ సర్పంచు సి.ఆంజినేయులు, సీనియర్ నాయకులు మారుతి, తలారి చంద్రమౌళి, నాగిరెడ్డి, డీలర్‌బాబు, సి.శేఖర్, హెచ్.హనుమంతు, జి.రంగప్ప, మాజీ ఎంపిటిసి చిత్తయ్య, మంగంపల్లి రామరాజు, వెంకటేషులు, పరమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 టెట్రాపాకెట్లు స్వాధీనం

**బెలుగుప్ప, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామంలో కర్ణాటక టెట్రాపాకెట్లు 24 స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్‌ఐ రామదాసు తెలిపారు. అంకె నారాయణ టెట్రాపాకెట్లు అమ్ముతుండగా ఏఎస్‌ఐ రామదాసు, పోలీసు సిబ్బంది అతన్ని పట్టుకుని అతని వద్ద నుంచి 24 టెట్రాపాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తామని తెలిపారు.

04ATP27_04ATP27.qxd 27-10-2024 PM 10:58 Page 1



# ఐఆర్‌ను తక్షణమే ప్రకటించాలి : పిఆర్‌టియు నేతలు డిమాండ్


ప్రసంగిస్తున్న పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎం గిరి ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

దీపావళి కానుకగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్‌కు 12వేతన సవరణ రిపోర్టు (పిఆర్‌సి రిపోర్ట్) వచ్చే లోపల 30 శాతం తాత్కాలిక భృతి(ఐఆర్) మంజూరు చేయాలని పిఆర్‌టియు ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎం గిరి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం అనంతపురం జిల్లా పిఆర్‌టియు కార్యాలయంలో పిఆర్‌టియు సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం ఒకటవ తేదిన జీతాలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం గాడిన పడుతుందని అందరూ కలిసి సహకరించారని తె లిపా రు. పిఆర్‌సి ఆలస్యం అయితే ఐఆర్ ఇచ్చే సంస్కృతి గతంలో మొట్టమొదటి 1999లో ఉద్యోగుల ప్రయోజనాల కోసం తీసుకు వచ్చింది కూడా చంద్రబాబునాయుడు అని గుర్తు చేశారు. 2023 జులై నెల న ఉంచి అమలు కావాల్సి న 12 పిఆర్‌సి ఆలస్యం అవుతోందన్నారు. కావున ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు తాత్కాలిక భృతి ప్రకటించి, చెల్లించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన విధంగా డిఎ బకాయిలు, పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిమ్మారెడ్డి, రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, ఎంవి శివారెడ్డి, కె.ఎల ప్ప పి.హనుమంతరెడ్డి, వై.ప్రసాదరెడ్డి, ఎ.కేశవరెడ్డి, బి.శ్రీనివాసులు, పి.హనుమంతరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, బి.వేమా రెడ్డి, డి.వెంకట నాయుడు, ఎల్.కేశవనాయుడు, కె.సీతారామాంజినేయులు, ఎస్. రామమూర్తి, ఎల్‌పి. మురళీ, వి. శివశంకర్‌రెడ్డి, జి.వెంకట నారా యణరెడ్డి, సి.రమణారెడ్డి, కె.జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత


వధువరులకు పార్టీ సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని తగరకుంట గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచు మాధవరాజు కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరి టాల సునీత హాజరై నూతన వధువరులైన సూర్యతేజ, రమ్యశ్రీలను ఆశీర్వ దించారు. వధువరులకు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదును ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ పాత పాళ్యం రాజాకృష్ణ, తగరకుంట బోయ రామాంజినేయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడులకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి


వధూవరులకు గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు రెయిన్బో విద్యార్థులు


టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ జయసింహారెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్రస్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు లయశ్రీ, యశ్వ ంత్ కుమార్ నాయుడు, హర్షవ ర్ధ న్‌రెడ్డి ఎంపికైనట్లు స్థానిక రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ జయసింహారెడ్డి తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆది వారం కదిరి సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారన్నారు. అయితే తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక కమిటీ విద్యార్థులు బహుమతులు, సర్టిఫికెట్‌లు ప్రధానం అభినందించారు. ఇదే విధంగా రాష్ట్రస్థాయిలో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆశీస్సులు అందచేశారు. ఇంతటి ప్రతిభ సాదించేందుకు విశేషంగా కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి డైరెక్టర్ జయసింహారెడ్డి అభినందించారు.

## జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్‌అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా న్యాయవాది వీరనారాయణ


వీరనారాయణ

నల్లమాడ అక్టోబర్ 27 ప్రభాతవార్త,

జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌క కమిటీ సభ్యునిగా మండలంలోని యర్రవంకపల్లి చెందిన కె. వీరనారాయణ నియమితు లయ్యారు. ఈ మేరకు కమిటీ కన్వీనర్ జిల్లా సంక్షేమశాఖ అధికారి శివరంగప్రసాద్ నుంచి ఆదివారం నియామక పత్రం అందు కున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మెన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎస్పీ, డీఆర్‌డీఏ పీడీ, సిరికల్చర్ జేడీ, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు వారి సమస్యలను పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పు డు జిల్లా కమిటీకి నివేదిక అందించడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యు నిగా తనను నియమించినందుకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, కన్వీనర్ శివరంగ ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సైన్స్ ఇన్నోవేషన్ మారథాన్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 28న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, యాజమాన్యపు పాఠశాలలు ఈ నెల 28న నిర్వహించే సైన్స్ ఇన్నోవేషన్ మారథాన్‌ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు, అదనపుప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి.నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి సైన్స్, గణిత ఉపాధ్యాయులు ముగ్గురు విద్యార్థులతో కనీసం మూడు టీంలను తప్పని సరిగా రిజిస్టర్ చేయవలసిందిగా ఆదేశించారు.

## టిటిసి పరీక్షలను పరిశీలించిన డీఈవో


పరీక్షలను పరిశీలిస్తున్న డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందనాయక్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

టిటిసి (లోయర్ గ్రేడ్- థియరీ) పరీక్షలు ఆదివారం నగరంలోని రాజేంద్ర నగరపా లక ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు, తిరిగి మధ్యా హ్నం 2 నుంచి 3 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3ః30 గంటల నుంచి 5 గంటల వరకు మూడు సెషన్లలో పరీక్షలు జరిగాయి. మెడికల్ సిబ్బంది మందులను అందుబాటులో ఉంచారు. పోలీసు బందోబస్తు కూడా నిర్వహించారు. ఈ పరీక్షలను నూతన డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందనాయక్ పరిశీలించారు. ఈ పరీక్షలకు 93 మందికి గాను 87 మంది హాజరై మిగిలిన ఆరు మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని డీఈవో, ఏసి తెలిపారు.

## విలువల బడి విద్యార్థుల చేయూత


చిన్నారులను చేరదీస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

బాధ్యత మరచి తండ్రి 9 సంవత్సరాల క్రితమే తమను వదిలేసి వెళ్లిపోయా డు, ఇప్పటికీ ఎక్కడున్నాడో కూడా తెలీదు. ఇంతకాలం ఎన్నో కష్టాలకోర్చి తమను పెంచిన కన్నతల్లి కష్టాలను భరించలేక కొద్ది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని ఈ ముగ్గురు ఆడ పిల్లలి న్ అనాధల్ని చేసి వెళ్లిపోయింది. ఉండటానికి ఆశ్రయం లేదు, తల్లిదండ్రులు లేరు, అనారోగ్యంతో పేదరికంతో బతికీడస్తున్న అమ్మమ్మ వద్ద తలదాచుకుంటున్న చిత్తూరు జిల్లా తవణంపల్లి పేటకు చెందిన శ్రేయుత, యామిని, భువనేశ్వరిల దీన గాథ ఇది. వీరి పరిస్థితిని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎస్.కె.లెనిన్‌బాబు ద్వారా తెలుసుకుని చలించిపోయిన విలువలబడుల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ముగ్గురు ఆడ పిల్లలను తమ తోబుట్టువులుగా అక్కున చేర్చుకున్నారు. మీకు అండగా మేమున్నామంటూ ఇకపై ప్రతినెలా వీరికి చదువుతోపాటు, జీవనం సాగించడానికి అయ్యే ఖర్చులను పంపడానికి సిద్ధమయ్యారు.

## విచ్చల విడిగా ఇసుక మాఫియా

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం నుంచి ఇసుక మాఫియా విచ్చల విడిగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నారని వారు వాపోతున్నారు. రాత్రి సమయం కాగానే మండల పరిధిలోని తరిమెల వద్ద ఏరు నుంచి కొందరు కల్లుమడి, ఇల్లూరు గ్రామాల మీదుగా జాతీయ రహదారి మీదుగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు మైనింగ్ అధికారులు దృష్టి పెట్టి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న టిప్పర్లు, ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాద ఘటనపై బండారు లీలావతి తీవ్ర దిగ్భ్రాంతి

### - ప్రభుత్వ తరపున వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం
### - టీడీపీ నాయకురాలు బండారు లీలావతి


రోడ్డు ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకుంటున్న టిడిపి నాయకురాలు బండారు లీలావతి



ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మాట్లాడుతున్న బండారు లీలావతి

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయనపల్లిక్రాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై శింగనమలనియోజకవర్గ టిడిపి సీనియర్‌నాయకురాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారును లారీ ఢీ కొన్న సంఘటలో ఆరు మంది మృతి చెందడం తీవ్రంగా తన మనస్సునుకలచి వేసిందని ఆమె అన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతుల కుటుంబాలను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే ఇలా దైవ చింతనలో ఉంటూ వారు ప్రశాంత జీవితం సాగించేవారు, ఇలా హఠాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమైన విషయం అని కచ్చితంగా వీరి కుటుంబాలను ఆదుకునేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట టిడిపి నాయకులు సాయి, పసుపుల హనుమంతరెడ్డి, జిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన నాయిబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### - నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధికారప్రతినిధి రమేష్‌బాబు


రమేష్‌బాబు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

10వతరగతి, ఇంటర్మీడియట్‌లో 2023-24 విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయిబ్రాహ్మణ విద్యార్థులకు నవంబర్ 24న జిల్లా కేంద్రంలోని జయమనెమ్మ కళ్యాణమండపంలో ప్రతిభా పురస్కారాలను అందచేయడం జరుగుతుందని నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధికారప్రతినిధి రమేష్‌బాబు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని 10వతరగతి ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులు 480 మార్కులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 520 మార్కులు పైబడి సాధించిన వారు అర్హులన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్స రంలో 850, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించాలన్నారు. నవం బర్ 15వతేదీలోపు జర్నలిస్టు రమేష్‌బాబు 9963 032014కు దరఖాస్తులు చేసుకోవాలన్నా రు. ఈ అవకాశాన్ని నాయిబ్రాహ్మణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రమేష్‌బాబుతో పాటు తాడిపత్రి నాయిబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్‌నారాయణ, రమణ, గిరి, మద్దిలేటిలు పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాడికి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పాఠశాలకు 1990-91 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యా యులు విజయభాస్కర్‌రెడ్డి, అశ్వత్‌రెడ్డి, నారాయణ స్వామి, కుళ్లాయిరెడ్డి, మహబూబ్‌బాష, జనార్ధన్, ఈశ్వరప్ప, దాదాపు 200 మంది విద్యార్థులు ఆత్మీయ అపురూప సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలోనే అనేక తీపి జ్ఞాపకాలు పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. అనంతరం ఆనాటి విద్యార్థులు నేడు నిర్వహిస్తున్న వృత్తి, కుటుంబ నేపథ్యం గురించి వివరించి తాము ఈ స్థాయికి కారణమైన గురువులను ప్రత్యేకంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనం తరం హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌భీమేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బలరామయ్య, రామయ్య, ప్రెస్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు తరలిరండి - వాల్మీకి సంఘం


ఆహ్వానపత్రం అందచేస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని వాల్మీకి సంఘం సభ్యులు, నాయకులు, ప్రజలు నవంబర్ 2న వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు తరలికా వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం కోరింది. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోయ వాండ్లపల్లి వాల్మీకి గుహల సమీపంలో జగద్గురు వాల్మీకి ప్రసన్నానందపురి మహాస్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా నాయకులు, ప్రజాప్రతినిధులకు వాల్మీకి సంఘం సభ్యులు ఆహ్వానపత్రికలను అందచేశారు.

## వివాహానికి హాజరైన బాణా నాగేశ్వర్‌రెడ్డి


వధూవరులతో బాణా నాగేశ్వర్‌రెడ్డి

యాడికి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని చింతలాయపల్లి గ్రామం సమీపంలోని కొండమీద వెలసిన శ్రీలక్ష్మీకొత్త వెంకటరమణస్వామి ఆలయం వద్ద ఆదివారం జరిగిన వివాహానికి మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి హాజర య్యారు. ముందుగా ఆయన స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా తాడిపత్రి పట్టణంలోని పుట్లూరురోడ్డులోని పద్మావతి కళ్యాణమండపంలో సజ్జలదిన్నె వారి వివాహ వేడుకలో ఆయన పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.

## రోగులకు అన్నదానం


భోజనం వడ్డిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభు త్వాసుపత్రిలో ఆదివారం 29 వవార్డు కౌన్సిలర్ కోటా సుశీ లమ్మ, లక్ష్మీరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. మున్సిప ల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిల అడుగుజాడల్లో సేవాకార్యక్ర మాల్లో భాగంగా ఆసుపత్రిలోని దాదాపు 200 మంది రోగులకు ఈ భోజన వసతి కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కృష్ణారెడ్డి, జశ్వంత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్న పోలీసులు


స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం దుంగలను చూపుతున్న పోలీసులు

నంబులపూలకుంట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఎర్రచందనం దుంగలు 21 పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం నంబులపూలకుంట మండలంలోని పెడబల్లి పంచాయితీ సమీపంలో వెలుగు చూసింది. పెడబల్లి పంచాయితీ పరిధిలోని నల్లగుట్ట తండా వెళ్లే రహదారి పక్కనున్న కాలువ సమీపంలో ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అయితే ఈ ఎర్రచందనం దుంగలు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఎర్రచందనంకాల్వ సమీపంలో దాచినట్లు తెలుస్తోంది. ఈ సమాచారంపైన పోలీసులు ఎస్సై భాషవలి, ఎర్రచందనం దొంగలుపూర్తిస్థాయిలో విచారించి త్వరలో పట్టుకుంటామని అలాగే రాత్రి సమయంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి అక్రమ రవాణా కూడా జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. పోలీసు సిబ ంది విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి


వధూవరులతో రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివా రం వివాహాలకు వైసిపి రాష్ట్ర కార్య దర్శి రమేష్‌రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలు

పెద్దవడుగూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని అప్పేచెర్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ వెంకటరాముడుకు గాయాలయ్యాయి. పెద్దపప్పూరు మండలం అమ్మలదిన్నె గ్రామానికి చెందిన వెంకటరాముడు పనినిమిత్తం ఆటోలో గుత్తికి వెళుతుండగా మార్గమధ్యంలో ఆటోను లారీ ఢీ కొంది. ఈ సంఘట నలో వెంకటరాముడు గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతన్ని గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు రెఫర్ చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

పెద్దవడుగూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని మేడిమాకులపల్లి సచివాలయం సమీపంలో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 11,520 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నంబులపూలకుంటలో మహిళకు పాముకాటు


చికిత్స పొందుతున్న మహిళ

నంబులవూలకుంట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

నంబులవూలకుంట మండల పరిధిలోని ధనియాని చెరువు గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మి శనివారం పాముకాటుకు గురైంది. ఆమె కుటుంబ సభ్యులు వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. డ్యూటీలో ఉన్న ప్రభుత్వ వైద్యురాలు షేక్ ఆసియా ఆమెకు చికిత్స చేయడంతో కోలుకున్నారు.

## మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పూల శ్రీనివాసరెడ్డి


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పూల శ్రీనివాసరెడ్డి

గాండ్లపెంట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

గాండ్లపెంట మండలం గాజులవారిపల్లి తండాకు చెందిన నర్సింగ్‌నాయక్ కొద్దిరోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసులు కుటుంబాన్ని పపరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న పూల శ్రీనివాసులు


నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న పూల శ్రీనివాసులు

గాండ్లపెంట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

గాండ్లపెంట మండలం మద్దివారి గొంది గ్రామానికి చెందిన నర్సిరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.